GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 342 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 21.06.2025 | పేజీలు : 3

# కాసుల కాళేశ్వరం

- కమిషన్ విచారణ తో డొంక కదిలేనా..?
- మంత్రి వర్గం మినిట్స్ తో ముడిపడిన కథ



**టి మీడియా, జూన్ 20, హైదరాబాద్ బ్యూరో:**

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణా రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలోని 18.26 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు కు నీరు అందిచ్చుటకు , 18.83 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాలని ప్రతిపాదించారు. ఇందులో భాగంగా ఏడు లింకులు, మూడు బ్యారేజులు 15 రిజర్వాయర్ లు, 22 పంప్ హౌసులు, 98 కిలోమీటర్ల ప్రెషర్ మెయిన్లు, 1,531 కిలో మీటర్ల ప్రధాన కాలువ, 203 కిలో మీ పొడవుగల సొరంగం నిర్మించడం జరిగినది. కాళేశ్వరం ప్రాజెక్టులో జలాశయాల నిలువ సామర్థ్యం మొత్తం 141.00 టీఎంసీ గోదావరి నీరు మెడిగడ్డ బ్యారేజు లెవెల్ ౦88 మీటర్ల నుంచి కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ లెవెల్ ౦618 మీ. ఎత్తుకు బహుళ దశలలో లిఫ్ట్ చేయబడుచున్నది.

> కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసిఆర్ హయం లో కట్టపడి,అదే కాలం లో దెబ్బతిన్నది.తెలుగు రాష్ట్ర లలో హాట్ టాపిక్ గా ఉన్న ఈ ప్రాజెక్టునిర్మాణం పై వేసిన కమిషన్ విచారణ తో అవినీతి డొంక కదిలేనా..? ఇప్పటికే ఈ ఎన్ సి శ్రీధర్ అక్రమాస్తులు వివరాలు ఏసీబీ వెల్ల డి చేసింది.విషయం కోర్టు పరిధిలో,శ్రీధర్ ఏసీబీ విచారణ లో ఉన్నారు.ప్రస్తుతంమంత్రి వర్గం మినిట్స్ తో కథ ముడిపదింది.రాజకీయ దుమారం లేపుతున్న కాళేశ్వరం పై టి మీడియా ప్రత్యేక కదనం ..

### రిజర్వాయర్ల స్వరూపం

కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ – 10లో భాగంగా మిడ్‌మానేరు నుంచి గోదావరి నీటిని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు తరలిస్తున్నారు. దీని కెపాసిటీ 3.50 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లీపూర్, ఎల్లాయిపల్లి, కొచ్చగుట్టపల్లి గ్రామాల మధ్యన ఈరిజర్వాయర్ ను నిర్మించారు. ప్రాజెక్టు ప్యాకేజీ –11లోఅన్నపూర్ణ నుంచి రంగనాయకసాగర్ రిజర్వాయర్‌కు నీటిని ఎత్తిపోస్తున్నారు. దీని కెపాసిటీ 3 టీఎంసీల సామర్థ్యం. ఇది చంద్లాపూర్, పెద్దకోడూరు గ్రామాల మధ్యన ఒక ద్వీప కల్పంలా ఉంటుంది. రిజర్వాయర్ మధ్యలో ఉన్న గుట్టపై ఎస్‌ఈ కార్యాలయంతోపాటు ఫోర్ సూట్ గెస్ట్ హౌజ్‌ను నిర్మించారు. ఈ రిజర్వాయర్ బండ్ నిర్మాణం 8.6 కిలో మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి కుడి, ఎడమ కాల్వల నిర్మించారు. జిల్లాలోని బెజ్జంకి మండలంలోని తోటపల్లి వద్ద 0.32 టీఎంసీల సామర్థ్యంతో తోటపల్లి ఆన్‌లైన్ రిజర్వాయర్ ఉంది. కొమురవెల్లి మండలం ఐనాపూర్ – తపాస్‌పల్లి గ్రామాల శివారుల మధ్య తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను 0.50 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు.. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేశారు.


### అన్నపూర్ణ రిజర్వాయర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లీపూర్, ఎల్లాయిపల్లి, కొచ్చగుట్టపల్లి గ్రామాల మధ్యన అన్నపూర్ణ (అనంతగిరి 3.50 టీఎంసీల సామర్థ్యం) రిజర్వాయర్‌ను నిర్మించారు. . అప్రోచ్ చానల్, గ్రావిట్ కెనాల్ 2.380, మెయిన్ కెనాల్ 7.65 కిలో మీటర్లు ఉంది. తిఇల్లంతకుంట మండలం తిప్పారం వద్ద ఓపెన్ సర్జిపుల్ పంపు నిర్మించారు. 92 మీటర్ల లోతులో ఈ ఓపెన్ సర్జిపుల్ పంపు ఉంది.ఒక్కో పంపు 106 మెగా వాట్లతో కలిగినవి నాలుగు, 120 మెగా వాట్ల ట్రాన్స్‌పార్మర్లను నాలుగింటిని బిగించారు.

### రంగనాయక సాగర్ రిజర్వాయర్

సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ – పెద్దకోడూరు గ్రామాల శివారులో శ్రీరంగనాయక సాగర్ రిజర్వాయర్‌ను 3 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 11లో భాగంగా నిర్మించిన ఈ రిజర్వాయర్ బండ్ 8.65 కి.మీ పొడవు ఉంటుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్నపూర్ణ రిజర్వాయర్ (బండ్ ) 1.746 కి.మీ వద్ద స్లూయిస్(తూం)ను ఏర్పాటు చేసి నాలుగు గేట్లను బిగించారు. హెడ్‌రెగ్యులేటర్ ద్వారా గ్రావిటీ కెనాల్, సొరంగం ద్వారా గోదావరి జలాలు శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి పంపింగ్ చేస్తున్నారు. ఈ రిజర్వాయర్ కు 2 ప్రధాన తూములు నిర్మించారు. గ్రావిటీ కాలువ, టన్నెల్ , పంప్ హౌజ్‌లు పనులు పూర్తి చేసి ప్రారంభించ రు..రంగనాయక సాగర్ కింద ప్రధాన కాలువ (45.572 కి.మీ) ల పనులు పూర్తి చేయడం జరిగినది. డ్రిస్టిబ్యూటరి కాలువలు 102 కి మీ గాను 87 కి.మీ. పూర్తి చేశారు. మైనర్ కాలువల పనులు 303 కి మీ లకు గాను 42 కి మీ పూర్తి చేశారు.





### మల్లన్నసాగర్ రిజర్వాయర్

. ఈ రిజర్వాయర్ నిర్మాణము వలన 8 గ్రామాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి అవి ఎర్రవల్లి, సింగారం, పల్లెపహాడ్, వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్, లక్ష్మీపూర్, రాంపూర్, బ్రాహ్మణ బంజేరుపల్లి, మరియు పాక్షికంగా ముంపునకు గురైన తోగుట, తుక్కాపూర్,తిప్పారం, మంగోల్ గ్రామాలు ఉన్నాయి. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్కొండ పోచమ్మ సాగర్ రిజర్వాయర్ 15టీఎంసీల సామర్థ్యం తో ఆయకట్టు సాగు, తాగునీరు మరియు పర్రిశమల కొరకు మర్కుక్ మండలంలోని, పాములపర్తి వద్ద నిర్మించారు.

---

# విశాఖ చేరుకున్న ప్రధాని మోదీ

## స్వాగతం పలికిన గవర్నర్, సీఎం

**టీ మీడియా ,జూన్20, విశాఖపట్నం :** విశాఖలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం – మోదీకి స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్

ప్రధాని మోదీ విశాఖకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధాని ఐఎన్ఎస్ దేగకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో చోళ గెస్ట్ హౌస్‌కు వెళ్లారు. రాత్రికి అక్కడే బస చేయనున్నారు.మరోవైపు యోగాంధ్ర నిర్వహ ణపై సీఎం చంద్రబాబు, పవన్, లోకేశ్‌తో ప్రధాని మోదీ ముచ్చటిం చారు. ఏపీ నాయకుల పనితీరు భేష్ అంటూ ప్రధాని ప్రశంసించారు. ప్రపంచం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేశారని ఆయమ పేర్కొన్నారు. యోగాంధ్రతో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నామని మోదీకి చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.మరోవైపు ప్రపంచం విశాఖ వైపు చూసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు తుదిదశకు చేరాయి. యోగా ఫర్ వన్ ఎర్త్–వన్ హెల్త్ ఇతివృత్తంతో ప్రభుత్వం యోగా డే నిర్వహిస్తోంది. సుమారు 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పెద్దఎత్తున జనం తరలి రావడంతోపాటు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజర వుతున్న ఈ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రణాళిక బద్ధంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.శనివారం ఉదయం ఆర్కేబీచ్ వద్ద 15,000ల మందితో యోగాసనాల కార్యక్రమంలో ప్రధాని పాల్గొనే ప్రధాన వేదిక సిద్ధం చేశారు. కాళీమాత విగ్రహం నుంచి భీమిలి వరకు సుమారు 23 కిలోమీటర్ల మేర మూడున్నర లక్షల మంది యోగాసనాలు వేసేలా దారి పొడవునా గ్రీన్ మ్యాట్ పరిచారు. ఒకవేళ వర్షం పడితే యోగాకు ఇబ్బంది లేకుండా ఏయూ ప్రాంగణంలో జర్మన్ టెంట్ల కింద 15,000ల మంది యోగా చేసేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రధానితో కలిసి యోగాసనాలు వేసేందుకు శిక్షకులు, విశాఖ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చేవారు ఇవాళ అర్ధరాత్రి నుంచే విశాఖ చేరుకుంటారు. శనివారం ఉదయం 5 గంటల కల్లా వారికి కేటాయించిన గ్యాలరీల్లోకి చేరుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. ఎవరెవరు ఏయే గ్యాలరీల్లోకి వెళ్లాలో ఇప్పటికే ఖచ్చితమైన సూచనలు చేశారు. ఒక్కో గ్యాలరీలో వెయ్యిమంది చొప్పున 376 కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేశారు. ఎవరికి సూచించిన కంపార్ట్‌మెంట్లలోకి వారు మాత్రమే వెళ్లాలని అధికారులు కోరారు.ప్రజలు గందరగోళానికి గురికాకుండా క్యూఆర్ కోడ్‌తో కూడిన సమాచారం అందుబాటులో ఉంచారు. ముందే రిజిస్ట్రేషన్ చేసుకోని వారూ అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరికీ యోగా మ్యాట్‌తోపాటు కిట్, వాటర్ బాటిల్, రెయిన్‌కోట్ ఇవ్వనున్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ శనివారం ఉదయం 6 గంటలకే ప్రధాన వేదిక వద్దకు చేరుకోనుండగా 7 గంటలకు ఆసనాలు ప్రారంభం కానున్నాయి. ప్రధాన వేదిక వద్ద మోదీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా 50 దేశాలకు చెందిన రాయబారులు, ముగ్గురు కేంద్ర మంత్రులు ఆసనాలు వేయనున్నారు. అతిపెద్ద కార్యక్రమం కావడంతో పదివేల మందితో భద్రతా ఏర్పాట్లు చేశారు. మరో 10,000ల మంది అధికారులు నిర్వహణ బాధ్యతలు పర్యవేక్షిస్తున్నారు. 1300 సీసీ కెమెరాలను రెండు కమాండ్ కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. 40 డ్రోన్లతో పహారా కాయనున్నారు.సముద్రంలో 11 యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది యోగాసనాలు వేయనున్నారు. మరోవైపు యోగా వేడుకల్లో పాల్గొనేందుకు పలువురు ప్రముఖులు, వివిధ దేశాల రాయబారులు ఇప్పటికే విశాఖ చేరుకున్నారు. ఇందులో పాల్గొనే వారి కోసం ప్రభుత్వం దాదాపు 8000ల ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాలను సిద్ధం చేసింది. మరోవైపు ప్రజలకు సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా సర్వీస్ ప్రొవైడర్లు హైపవర్ సెల్‌టవర్లను ఏర్పాటు చేశారు.



---

# 8 ఏళ్లలో.. 14,741 ఎన్‌కౌంటర్లు

- 234 మంది మరణించగా
- 9,202 మందిగాయపడ్డారు

**టి మీడియా, జూన్ 20 లక్నోబ్యూరో:**

2017 నుండి 2024 వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్లపై తాజా డేటా విడుదలైంది. 234 మంది నేరస్థులు మరణించగా, 9,202 మంది గాయపడ్డారు. 14,741 ఎన్‌కౌంటర్లు జరిగాయి, 30,293 మంది అరెస్ట్ అయ్యారు. మీరట్, వారణాసి, ఆగ్రా జోన్లలో ఎక్కువ ఎన్‌కౌంటర్లు జరిగాయి.2017లో బీజేపీ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ అంతటా పోలీసు ఎన్‌కౌంటర్లలో గణనీయమైన పెరుగుదల ఉందని ఇటీవలి డేటా వెల్లడిస్తోంది. ఈ ఆపరేషన్లలో అనేక మంది నేరస్థులు హతమయ్యారు. అలాగే వేల సంఖ్యలో పలువురు గాయపడ్డారు. అయితే తాజాగా మొట్ట మొదటిసారి ఉత్తరప్రదేశ్ పోలీసులు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర నేర నిరోధక కార్యకలాపాలపై సమగ్ర డేటాను విడుదల చేశారు.

యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) రాజీవ్ కృష్ణ విడుదల చేసిన డేటా ప్రకారం.. 2017 నుంచి 2024 మధ్య పోలీసు ఎన్‌కౌంటర్లలో మొత్తం 234మంది కరడుగట్టిన నేరస్థులు హతమయ్యారు. అదనంగా ఈ ఘర్షణల్లో 9,202 మంది నేరస్థులు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నేరాలకు వ్యతిరేకంగా కఠినమైన జీరో–టాలరెన్స్ విధానాన్ని అమలు చేసింది. గత ఎనిమిది సంవత్సరాలలో ఉత్తరప్రదేశ్ అంతటా 14,741 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. ఈ ఆపరేషన్లలో 30,293 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. అయితే ఎన్‌కౌంటర్ ఆపరేషన్స్ సమయంలో పోలీసులు కూడా మరణించారు. విధి నిర్వహణలో నేరస్థులతో పోరాడుతున్నప్పుడు 18 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 1,700 మంది పోలీసులు గాయపడ్డారు.డేటా ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే మీరట్ జోన్‌లో అత్యధికంగా ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. మొత్తం 4,183 ఆపరేషన్లలో 7,871 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. 2,839 మంది గాయపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో 77 మంది భయంకరమైన నేరస్థులు మరణించారు. అలాగే ఇద్దరు పోలీసులు వీరమరణం పొందగా, 452 మంది గాయపడ్డారు. వారణాసిలో1,041 ఎన్‌కౌంటర్‌లలో 2,009 మంది నేరస్థులను అరెస్టు చేశారు. 605 మంది గాయపడ్డారు, 26 మంది మరణించారు. 96 మంది పోలీసు అధికారులు



గాయపడ్డారు. అలాగే ఆగ్రా జోన్‌లో 2,288 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. దీని ఫలితంగా 5,496 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు, 715 మంది గాయపడ్డారు. 19 మంది మరణించారు. ఎన్‌కౌంటర్ సమయంలో 56 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.


---

# స్విస్ బ్యాంకుల్లో తగ్గిన భారతీయుల డిపాజిట్లు

## స్విస్ నేషనల్ బ్యాంక్ డేటాలో వెల్లడి

**టి మీడియా, జూన్ 20 హైదరాబాద్ బ్యూరో:**

గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు దాదాపు 18 శాతం తగ్గాయి. 2015లో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు సుమారు 425 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు (సుమారు రూ.45,000 కోట్లు) ఉండగా, అవి 2024 నాటికి 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు (రూ.36,600) తగ్గాయి. ఈ మేరకు స్విస్ నేషనల్ బ్యాంక్ తాజా గణాంకాలను విడుదల చేసింది.స్విస్ నేషనల్ బ్యాంక్ డేటా ప్రకారం, కొవిడ్ మహమ్మారి సమయంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు గణనీయంగా పెరిగాయి. ఈ డిపాజిట్లు పది సంవత్సరాల గరిష్ఠ స్థాయి 602 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లను తాకాయి. అయితే కొవిడ్ ముగిసిన తర్వాత స్విస్ బ్యాంకులో మళ్లీ భారతీయుల డిపాజిట్లు తగ్గడం ప్రారంభించాయి. 2023లో 309 మిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉన్నాయి. 2024లో అవి 37 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు పెరిగి 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు చేరుకున్నాయి. ఈ వార్షిక పెరుగుదల ఉన్నప్పటికీ గత దశాబ్ద కాలంలో డిపాజిట్లు తగ్గాయి. అయితే, స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు మాత్రమే కాదు. ప్రపంచంలోని అనేక ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి.యూకే జాతీయుల డిపాజిట్లు 2015లో 44 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 2024 నాటికి 31 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.చైనా దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి. 5.01 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 4.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.భారత్ పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశీయుల కూడా స్విస్ బ్యాంకులో డిపాజిట్లను తగ్గించారు.గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో పాకిస్థాన్ జాతీయుల డిపాజిట్లు భారీగా తగ్గాయి. పాకిస్థాన్ దేశస్థుల డిపాజిట్లు 2015లో 947 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లుగా ఉన్నాయి. కానీ 2024 నాటికి 241 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు గణనీయంగా తగ్గాయి. డిపాజిట్లలో దాదాపు 75 శాతం తగ్గుదల కనిపించింది.బంగ్లాదేశ్ జాతీయుల విషయంలో కూడా ఇదే ధోరణి కన్పించింది. స్విస్ బ్యాంకుల్లో బంగ్లా దేశీయుల డిపాజిట్లు 2015లో 48 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉన్నాయి. 2024లో కేవలం 12.6 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి. దాదాపు 73 శాతం డిపాజిట్లు తగ్గాయి.సౌదీ అరేబియా పౌరుల డిపాజిట్లు గత పదేళ్లలో దాదాపు సగానికి తగ్గాయి. 2015లో 8.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉండేవి. అవి 2024 నాటికి 4.8 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు తగ్గాయి.




---

# ఏపీ వల్లే బనకచర్ల వివాదం 3లో..

## చంద్రబాబుతో చర్చలకు సిద్ధం

# స్ట్రీట్‌లైట్ కింద చిన్నారి చదువు

- డాక్టర్ కావాలనే లక్ష్యం
- తండ్రి లాంటి వారిని బతికించాలనే ఆశ





**టి మీడియా, జూన్ 20, ఢిల్లీబ్యూరో:**
బిహార్‌కు స్నేహా కుమారి అనే తొమ్మిదేళ్ల బాలిక రోడ్డుపక్కన స్ట్రీట్ లైట్ కింద చదువుకునే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇంట్లో కరెంట్ లేకపోయినా చదువు మానకుండా స్నేహ, పక్కనే ఉన్న సోలార్ సిగ్నల్ స్ట్రీట్‌లైట్ వెలుగులో పుస్తకాలు తెరచి డాక్టర్ కావాలన్న కలను అల్లుకుంటుంది. అలాగే తన తండ్రిని బతికించాలన్న ఆశే ఆమెకు చదువు పట్ల గౌరవాన్ని కలిగిస్తోంది.

**చీకటి మధ్య వెలుగుతో పోరాటం**
స్నేహ చైతన్యం సోషల్ మీడియాలో ఓ ఫోటోతో వెలుగులోకి వచ్చింది. రాత్రివేళ ఆమె ఒక స్ట్రీట్ లైట్ కింద పడుకొని చదువుతున్న ఫోటో వైరల్ కావడంతో ఆమె కథ దేశవ్యాప్తంగా తెలిసింది. గయాకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామం మహాదళిత వర్గానికి చెందినది. ఆ నియోజకవర్గం కేంద్ర మంత్రిగా ఉన్న జితన్ రామ్ మాంజీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినప్పటికీ ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు అక్కడికి చేరకపోవడం బాధాకరం అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో స్నేహ చదువుతో తన జీవితాన్ని మార్చుకోవాలనుకుంటున్న తీరు ఎంతో ప్రేరణాత్మకంగా మారింది.

**డాక్టర్ కావాలనే పట్టుదల!**
స్నేహ తండ్రి మహేష్ చెన్నైలో కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. కానీ కిడ్నీ వ్యాధి రావడంతో పనులు మానేయాల్సి వచ్చింది. ఇప్పటివరకు చికిత్స కోసం లక్ష రూపాయలకుపైగా ఖర్చు చేసినా ప్రభుత్వం నుండి ఏ సహాయం రాలేదు. ఆయుష్మాన్ కార్డు కూడా లేకపోవడం వల్ల ఎక్కడా మెరుగైన వైద్యం అందలేదు. సోలార్ స్ట్రీట్‌లైట్ వెలుగులో చదువుకుంటున్న తొమ్మిదేళ్ల స్నేహాకు, లక్ష్యం మాత్రం ఎంతో గొప్పది.నా తండ్రిని, అలాగే మంచి ఆసుపత్రుల్లో చికిత్స కోసం ఖర్చును భరించలేని వారికి నేను నయం చేయాలనుకుంటున్నా" అని ఆమె చెబుతుంది. చిన్న వయసులోనే బాధ్యతను తనపై వేసుకున్న ఆ చిన్నారి, చీకటి పరిస్థితుల్లోనూ తన కుటుంబానికి వెలుగు చూపే ఆశగా నిలుస్తోంది. పైగా స్నేహ కుటుంబం రోజుకు ఒక్కసారి మాత్రమే అన్నం తింటుంది. కానీ అమ్మ శిల్పాదేవి ఎంత సంపాదిస్తే అంతే జీవనం.

**సోషల్ మీడియా ప్రభావం**
స్నేహ కుటుంబంలో ఏడుగురు సభ్యులు ఉండగా కేవలం ఇద్దరికే రేషన్ కార్డు ఉంది. ప్రధాన్ మంత్రి అవాస్ యోజన కింద ఇల్లు రాలేదు. ఆధార్ కార్డులు లేవు. దీనివల్ల ఏ ప్రభుత్వ పథకం ప్రయోజనాలు అందకపోయాయి. స్నేహ కుటుంబం నివసిస్తున్న భేదియా ఖుర్ద్ గ్రామానికి అభివృద్ధి అంటే తెలియదు. అధికారుల ప్రకారం, ఇలాంటివి అప్పటివరకు వెలుగులోకి రాలేదు.. కానీ సోషల్ మీడియాలో చైతన్యం రావడంతో మండల అభివృద్ధి అధికారి వచ్చి వారి పరిస్థితిని పరిశీలించారు. పిల్లలకు ఆధార్ కార్డులు, రేషన్ బెనిఫిట్స్ ఇప్పించబోతున్నామని హామీ ఇచ్చారు.

**స్పందించిన నేతలు- కానీ మార్పు ఎప్పుడూ?**
ఘటనపై సోషల్ మీడియాలో చర్చ పెరగడంతో ఎంపీ జితన్ రామ్ కుటుంబాన్ని కలుస్తానని అన్నారు. అలాగే అభివృద్ధిని అందిస్తానని చెప్పారు. ఒక్క మహాదళిత బిడ్డలు కూడా రోడ్డుపై చదవకూడదని వ్యాఖ్యానించారు. కానీ మాటలు మాత్రమే మార్పు తీసుకురావు. స్నేహ ఇప్పటికీ అదే స్ట్రీట్ లైట్ కింద చదువుతోంది. అభివృద్ధి వాగ్దానాల కోసం వేచిచూడకుండా తన లక్ష్యం కోసం ముందుకెళ్తోంది. ఆమె శ్రమను చూసిన ప్రతి పేద కుటుంబం పిల్లలు తనను ఆదర్శంగా తీసుకుంటున్నారు.

**ఇతర ప్రాంతాల్లో పరిస్థితి ఏంటి?**
భారత్‌లో ఇలాంటి పరిస్థితులు వేలాది గ్రామాల్లో కనిపిస్తూనే ఉన్నాయి. విద్యపై ప్రభుత్వాలు భారీ నిధులు ఖర్చు చేస్తున్నా చివరి వ్యక్తికి ఉపయోగపడాలంటే ఆ పథకాలు అక్కడికి చేరాలి. నేటి తరానికి చదువు ద్వారా మార్పు రావాలంటే స్నేహ లాంటి కథలు ప్రభుత్వ దృష్టిలో పడటం తప్పనిసరి. మరి ఇలాంటి పరిస్థితి దేశంలో ఇంకా ఎన్నటికీ మారుతుందో కాలమే సమాధానం ఇవ్వాలి.



## ఏస్సీ,ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యులకు వినతిపత్రం

**టీ మీడియా,జూన్ 20,గోదావరిఖని :**
ఏస్సీ, ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించిన ధలిత బహుజన లేబర్ సంక్షేమ సంఘం వ్యవస్థపాక అద్యక్షులు బొంకూరి కైలాసం,పెద్దపల్లి జిల్లా,పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామలోని,పీవీసీ ఇటుక బట్టిలో చిన్నపిల్లతో వెట్టిచాకిరీ చేయిస్తున్న యజమాని వెంకన్న ను,ఇదెంటని ప్రశ్నించినందుకు గాను,కులం పేరుతో ధూషించరాని,చంపేస్తా అని అనడం జరిగినది,అని బొంకూరి కైలాసం తేలిపారు..ధీనిపై వెంటనే యజమని లైసెన్స్ రద్దు చేసి,అతనిపై చట్టపరమైన చర్యలు తిసుకోని భాల కార్మికులకు వెట్టి చాకిరి నుండి విముక్తి కలగచేయాలని ఏస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలనీ వినతి పత్రం లో కోరడం జరిగినది.ధినికి గాను వడ్డేపల్లి రాంచేందర్ సానుకులంగా స్పందించడం జరిగింది అని తెలిపారు.

## ఇందిరమ్మ జాభితాలో అక్రమార్కులను తొలగించాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసంలో శుక్రవారం సభ్యులు మాట్లాడుతూవనపర్తి జిల్లా కేంద్రంలో 33 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రకటించి వారికి పత్రాలు అందజేయడం జరిగింది. కానీ అందులో కొందరు కోటీశ్వరులు, కొందరు రాజకీయ నాయకులు, కొందరు మాజీ కౌన్సిలర్లు, కొందరు కౌన్సిలర్ అభ్యర్థులకు జాబితాలో చోటు కలిపించడంతో ఐక్యవేదిక పోరాటం చేసి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే కొందరు మంచివారు తమకు ఇల్లు వద్దని వాపస్ చేయడం జరిగింది. వారికి ప్రత్యేక ధన్యావాదాలు. అదే జాబితాలో మిగతా 150 మంది వరకు అక్రమార్కులు ఉన్నారని వారిని తొలగించాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందనీ, ఇందుకు సంబంధించిన అధికారులను, నాయకులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఈ పథకము బీదవారికి ప్రవేశపెట్టిందని అక్రమార్కుల కోసం కాదని, తేల్చి చెప్పిన నాయకులు. లేనియెడల చట్ట ప్రకారం అనుమతి తీసుకుని ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.పోరాటం చేసే వారి గొంతు ఎవరూ నొక్కలేరని, మా అధ్యక్షుని వాట్సాప్ బ్లాక్ చేసినంత మాత్రాన మా పోరాటం ఆగదని ఇంకా మా గొంతుకలు పెరుగుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, కురుమూర్తి, రాము, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో రచ్చబండ



**టీ మీడియా,జూన్ 20,గోదావరిఖని:**
మోడీ ప్రభుత్వం సంకల్ప సాకార వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరంతర కార్యక్రమాల నిర్వహణ కు శ్రీకారం చుట్టింది.స్థానిక ఓల్డ్ అశోక్ థియేటర్ సెంటర్ వద్ద శుక్రవారం రచ్చబండ కార్యక్రమం ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూనరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వం లో భారతదేశం ప్రపంచం లో 4 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించింది.వికసిత్ భారత లక్ష్యం సాకర దిశగా,ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగుతు,ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా యావత్ దేశం ప్రధాని కి అభినందనలు తెలుపుతుంది.ఆపరేషన్ సింధూరం పేరు తో ప్రపంచ దేశాలకు మన బలమేంటో చూపించి,ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేసి నూతన ఒరవడి సృష్టించింది అని అన్నారు.ప్రజా శ్రేయస్సే బీజేపీ ధ్యేయం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పేద ప్రజలకు మూడు నెలల పాటు ఉచిత రేషన్,సన్న బియ్యం,ఉజ్వల యోజనగ్యాస్, ఇంటింటికిమరు గుదొడ్లనిర్మాణం, స్వచ్ఛభారత్, రహదారులు హైవేల నిర్మాణం, గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ,మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్,జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,తిలక్ నగర్ మండల అధ్యక్షుడు ఐత పవన్ కుమార్,జక్కుల నరహరి,అందే రాజ్ కుమార్ చారి,మాజీ మండల ప్రధాన కార్యదర్శిబుంగమహేష్,పిట్టల కొమురయ్య,అంకర్ భరత్,కళ్యాణ్,బాలు,పృధ్విరాజ్,దాసరి సుమ, పవన్,తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైనకుటుంబాన్ని పరామర్శించిన కొమ్ము చెన్నకేశవులు మాదిగ



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా గట్ల ఖానాపురం గ్రామంలో మహిళా హత్య, అత్యాచారాన్నికి గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.పెద్దమందడి మండలం గట్ల ఖానాపురం గ్రామంలో రేణుక ఎస్సీ కులం మాదిగ కులానికి చెందిన నిరుపేద కూలి కుటుంబానికి చెందిన ఆమె హత్యకు గురి చేసిన కురుమూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసు శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా ఆ కుటుంబానికి జరగాల్సిన చట్టపరమైన ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ అభివృద్ధి రంగాల్లో ముందు వరుసలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు అమల్లోకి వచ్చినప్పుడు మొదటి ప్రాధ్యానత ఆ కుటుంబానికి ఇవ్వాలి.స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యం కల్పించి పైన తెలిపిన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాములు, ఎమ్మార్పీఎస్ అల్వాల గ్రామ అధ్యక్షులు నాగరాజు, సురేష్, రాజు, శేఖర్, జర్నలిస్టులు, గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సరఫరా కాని మిషన్ భగీరథ నీళ్లు

- ఇబ్బందులు పడుతున్నపట్టణ ప్రజలు



**టీ మీడియా, జూన్ 20 మెదక్ జిల్లా ప్రతినిధి :**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డిలిజిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ నాగేష్ వినతి పత్రం అందజేసిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిమెదక్ పట్టణంలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ మంచినీళ్లు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడారు .పైప్ లైన్ మరమ్మత్తు పనులు త్వరి గతిన పూర్తి చేసి మంచి నీటి సరఫరా చేయించాలని అడిషనల్ కలెక్టర్ నాగేష్ ను కోరారు.మెదక్ మున్సిపల్ పరిధిలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్డబ్ల్యూఎస్ మున్సిపల్ అధికారులు అధికార ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేరు, ఇది దురదృష్టకరమైన పరిస్థితి అని అన్నారు. . ఏ అధికారి కూడా సక్రమంగా పర్యవేక్షించకపోవడంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. నాలుగు రోజుల నుండి మెదక్ పట్టణంలో తాగునీరు రాకపోవడం దురదృష్టకరం. రేపటిలోగా రిపేర్లు చేసి ప్రజలకు నీరు అందించాలి. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిల్ల. ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ లు విశ్వం,జయరాజ్, ఆర్కెశ్రీనివాస్,కిషోర్, మాయ.మల్లేశం, పట్టణ పార్టీ కొకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కాసాపురం మధు, జగదీష్, రవి, అమీర్, వేణు, రంజిత్,తరుణ్, తదితరులు ఉన్నారు.

# సెకండ్ హ్యాండ్ వాహనం కొనుగోలు చేస్తున్నారా

- ఈ జాగ్రత్తలు తీసుకోకుంటే చిక్కుల్లో పడే ఛాన్స్




**టి మీడియా, జూన్ 20 బిజినెస్‌బ్యూరో:**
బాగ్‌లింగంపల్లికి చెందిన ఓ దుకాణాదారుడు ఇటీవల తన బైక్?ను విక్రయించాడు. కొనుగోలు చేసిన వ్యక్తి 3 నెలలుగా ఈఎంఐ చెల్లించకపోవడంతో అమ్మిన వ్యక్తి ఇంటికి బ్యాంకు ఆఫీసర్స్? వచ్చారు. తన వాహనాన్ని విక్రయించినా యాజమాన్య హక్కులను(ఓనర్?షిప్? రైట్స్) కొనుగోలుదారు తనపై మార్చుకోకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది.కొత్త వెహికల్స్? కొనేటువంటి ఆర్థిక స్థోమత చాలామందికి ఉండదు. దీంతో సెకండ్ హ్యాండ్ బండ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఓనర్? పలు కారణాలతో అమ్మేస్తుంటే మరికొందరు ఇలాంటి వారిని ఆసరాగా చేసుకుని చోరీ చేసిన వెహికల్స్?ను తక్కువ ధరకే విక్రయిస్తుంటారు. తక్కువ ధరకే వస్తుండటం వల్ల వాటి కొనుగోలుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని, వాహనాన్ని విక్రయించేవారు యాజమాన్య హక్కులు మార్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా అమ్మేవారు కొనుగోలు చేసేవారు ఇద్దరూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు పోలీసు కేసులు కూడా ఎదుర్కోవాల్సి రావొచ్చు.

**ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి :**
వెహికల్? ఛాసిస్ నంబరును తప్పనిసరిగా తనిఖీ చేయాలి. ఆర్సీపై ఉన్నది, ఛాసిస్ నంబరు ఒకటేనా లేదా అనే విషయాన్ని సరిచూసుకోవాలి. అన్ని రకాల పత్రాలున్నవో లేవో తనిఖీ చేయాలి. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), పొల్యూషన్, ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లను చెక్ చేసుకోవాలి.15 ఏళ్లు దాటిన తుక్కు చేయాల్సిన వెహికల్స్?ను విక్రయించేందుకు కొంతమంది యత్నిస్తుంటారు. ఇలాంటి సమయంలో అప్రమత్తంగా ఉండటం అవసరం. రిజిస్ట్రేషన్ తేదీని చెక్? చేయాలి.ఆర్టీఓ ఆఫీస్ పరిధి మారినప్పుడు 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' (ఎన్ఓసీ) తీసుకోవడం మస్ట్!వాహనంపై చలాన్లు ఉన్నాయో లేదో అనే విషయాన్ని చెక్ చేయాలి. ఉంటే అవి కట్టాకే కొనుగోలు చేయడం మంచిది.నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్?తోనూ కొంతమంది తప్పుదోవ పట్టిస్తుంటారు. ఆ వెహికల్? విక్రయదారు పేరు మీదే ఉందో? లేదో? అనే విషయాన్ని తనిఖీ చేయాలి.కేసుల్లో చిక్కుకున్న వెహికల్స్?ను అంటగట్టాలని ప్రయత్నిస్తుంటారు. అలాంటివారిపై అనుమానం వస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సబ్యులుగా అతీక్ అహ్మద్



**టీ మీడియా, జూన్ 20,వనపర్తి బ్యూరో :**
ప్రడాక్టర్ అతీక్ అహ్మద్ మరో అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు.ఆయన నిస్వార్థ సేవా ప్రస్థానానికి గుర్తింపుగా, న్యూయార్క్‌లో ఉన్న ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సంస్థ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ వారు ఆయనకు గౌరవ సభ్యత్వాన్ని (మెంబర్షిప్) ప్రదానం చేశారు. ఇటీవలే డాక్టర్ అతీక్ అహ్మద్ , కాలిఫోర్నియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్నారుఇది ఆయన సామాజిక న్యాయం, విద్య, శాంతి, మానవ హక్కుల పరిరక్షణలో చేసిన విశిష్ట కృషికి ప్రతిఫలంగా లభించిన గుర్తింపు.డాక్టర్ అతీక్ అహ్మద్ సేవలు ఉద్యోగ పరంగా కాక, సమాజానికి కూడా వెలుగునిచ్చే దీపస్తంభంలా నిలిచాయి. ఆయన సేవలు ఎందరికో మార్గదర్శనం.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ అతీక్ అహ్మద్ ఈ గౌరవం వ్యక్తిగతంగా నాకు లభించిన గుర్తింపు కాదు. ఇది మానవ హక్కుల పరిరక్షణ లో నేను చేస్తున్న ప్రతి కృషికి నిదర్శనం. ఈ సభ్యత్వం నాకు మరింత బాధ్యతను, మరింత స్ఫూర్తి కలిగిస్తోంది.

## పేద మైనార్టీ కుటుంబానికి అండ

- ఎంఐఎం మండల అధ్యక్షులుఎండి అఫ్రోజ్



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన పేద ముస్లిం కుటుంబానికి పెబ్బేరు మండల ఎంఐఎం అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ప్రత్యేక చొరవతో ఖైరుల్ మొమినిన్ చారిటబుల్ ట్రస్ట్ బండ్లగూడా (హైదరాబాద్) ట్రస్ట్ ద్వారా పేద ముస్లిం కుటుంబానికి చెందిన అమ్మాయి పెళ్లి వివాహానికి సంబంధించిన పెళ్లి సామాగ్రిని అంతా ఆ కుటుంబాన్ని అందించి పెళ్లికూతురు అన్నగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో పాటు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖులు కూడా ఈ సందర్భంగా సామాగ్రిని అందించి వారి కుటుంబానికి అండగా నిలిచిన బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు జాకీర్, పెబ్బేరు మండల ఎంఐఎం ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్, జనరల్ సెక్రెటరీ అమెర్, మీడియా ఇంచార్జ్ సమీర్, ఇర్ఫాన్, రెహన్,మధు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ ఖాయం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడీయా, జూన్ 20, వనపర్తి బ్యూరో :**
పోరాట పటిమ ప్రదర్శించిన పెద్దమందడి బి.ఆర్.ఎస్ శ్రేణులు.స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశములో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి అపూర్వ ఆదరణ.పెద్దమందడి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం అమ్మపల్లిలోని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో జరిగింది.ఇట్టి సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమనాటి పోరాటస్ఫూర్తి ప్రదర్శిస్తామని కన్నతల్లిలాంటి పార్టీతో అన్ని ప్రయోజనాలు పొంది ద్రోహం చేసిన నాయకులకు గుణపాఠం వచ్చేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయధూందుభి మ్రోగిస్తామని ప్రతిన బునారు.మండల నాయకులు ప్రతి గ్రామము తిరిగి రావాలని ప్రజల కష్టసుఖాల్లో ఉన్న వారికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.తనకథ ఏమాత్రం అనుమానం లేదని ఈసారి పెద్దమందడి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ పురుద్ఘాటించారు. చేయడంససూ ఖాయమని పునరుద్ఘాటించారు.ఈ సమావేశములో మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్,మాజీ ఎం.పి.పి మన్నెపు రెడ్డి,నగ్గేంద్రం యాదవ్ మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ కడియం కావ్యను కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు చందర్



**టీ మీడియా ,జూన్20, వరంగల్ బ్యూరో:**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, అనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, మర్యాదపూర్వకంగా కలవనైనది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్,హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు,కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్ట్రక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతిరావు, కలవనైనది.

# తగ్గిన బంగారం ధర



**టి మీడియా, జూన్ 20, ఢిల్లీబ్యూరో:**
దేశంలో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. గురువారం 10 గ్రాముల? బంగారం ధర రూ.1,02,270 ఉండగా, శుక్రవారం నాటికి రూ.470 తగ్గి రూ.1,01,800కు చేరుకుంది. గురువారం కిలో వెండి ధర రూ.1,14,404 ఉండగా, శుక్రవారం నాటికి రూ.4,974 తగ్గి రూ.1,09,430కు చేరుకుంది. : హైదరాబాద్?లో పది గ్రాముల? బంగారం ధర రూ.1,01,800గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,430ఉంది. విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.1,01,800గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,430గా ఉంది. : విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,01,800గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,430గా ఉంది. : ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.1,01,800గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,430గా ఉంది.గమనిక? : పైన పేర్కొన్న ధరలు ఉదయం మార్కెట్? ప్రారంభంలో ఉన్నవి మాత్రమే. ఈ గోల్డ్?, సిల్వర్? రేట్లు మారుతూ ఉంటాయి. గమనించగలరు.

**గోల్డ్ ధర...?**
అంతర్జాతీయ మార్కెట్?లోనూ గోల్డ్, సిల్వర్ రేట్లు భారీగా తగ్గాయి. గురువారం ఔన్స్ గోల్డ్3373 డాలర్లు ఉండగా, శుక్రవారం నాటికి 19 డాలర్లు తగ్గి 3354 డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఔన్స్? సిల్వర్? ధర 35.83 డాలర్లుగా ఉంది. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు వస్తుండడమే ఇందుకు కారణం.ప్రస్తుతం బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 289 పాయింట్లు లాభపడి 81,651 వద్ద ట్రేడవుతోంది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 88 పాయింట్లు వృద్ధి చెంది 24,881 వద్ద కొనసాగుతోంది.

**లాభాల్లో ఉన్న షేర్లు**
ఎం అండ్ ఎం, భారతీ ఎయిర్?టెల్?, సన్?ఫార్మా, హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్?, ఆల్ట్రాటెక్ సిమెంట్?, ఎస్?బీఐ, పవర్?గ్రిడ్?, రిలయన్స్?, నెస్లే ఇండియా
నష్టాల్లో ఉన్న షేర్లు : బజాజ్ ఫైనాన్స్?, కోటక్ బ్యాంక్?, ఇండస్?ఇండ్ బ్యాంక్?, టెక్ మహీంద్రా, టైటాన్?, టాటా మోటార్స్?, ఇన్ఫోసిస్?, హెచ్?సీఎల్ టెక్

రూపాయి విలువ
నేడు రూపాయి విలువ 15 పైసలు పెరిగింది. అమెరికన్? డాలర్?తో పోల్చితే ప్రస్తుతం రూపాయి మారకం విలువ రూ.86.58గా ఉంది.

**పెట్రోల్, డీజిల్?? ధరలు**
తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్?, డీజిల్? ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్?లో లీటర్ పెట్రోల్? ధర రూ.107.45గా ఉంది. డీజిల్? ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నం?లో లీటర్ పెట్రోల్? ధర రూ.108.27గా ఉంది. డీజిల్? ధర రూ.96.16గా ఉంది. ఢిల్లీలో లీటర్? పెట్రోల్? ధర రూ.94.76గా ఉంటే, డీజిల్? ధర రూ.87.66గా ఉంది.

# వారి వల్లే కేసీఆర్, కేటీఆర్‌లు నాశనం అయ్యారు

- సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కొండా మురళీధర్‌రావు



**టీ మీడియా ,జూన్20, వరంగల్ బ్యూరో :**
కాంగ్రెస్? పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ప్రతిపక్షానికి చెందిన ఓ నాయకుడిపై మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. వరంగల్ సిటీలోని పోచమ్మ మైదాన్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల్లో ఆయన మాట్లాడారు. వరంగల్‌లో కొంతమంది నేతలు తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించారని, ఆ పార్టీని భ్రష్టు పట్టించారని అన్నారు. ఆ తరువాత బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌ల వద్దకు చేరారని, తప్పుదోవ పట్టించి వారినీ నాశనం చేశారని, వారిలో ఒకరు గతంలో ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు అని తెలిపారు.

**ఆమె శాఖలకు పైసలు రావడం లేదు**
పరకాలలో 75 సంవత్సరాల నాయకుడు ఒకరు తన దగ్గరికి వచ్చి కాళ్లు పట్టుకున్నారని, ఈసారి ఎన్నికల్లో గెలిపిస్తే వచ్చేసారి తమకు వదిలేస్తానని చెప్పారని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన కుమార్తె సుష్మితా పటేల్ పరకాల నుంచి బరిలో ఉంటుందని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులను, కార్పొరేటర్లను గెలిపించుకోవాలని, పైసలివ్వాలని, ఓట్లు వేయించుకోవాలని, ఇదే తమ పనని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఉండగా, కొండా సురేఖ మంత్రి పదవి ఎటూ పోదని స్పష్టం చేశారు. ఆమె శాఖలకు పైసలు రావడం లేదని, తానే ప్రతి నెలా ఖర్చులకు రూ.5 లక్షలు పంపిస్తున్నానని అన్నారు.

**తరువాత స్పందిస్తాం**
మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ వ్యాఖ్యలపై నివేదిక కోరినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. అక్కడి డీసీసీ అధ్యక్షుడు, పర్యవేక్షకుడుల నుంచి నివేదిక వచ్చిన తరువాత మాత్రమే స్పందిస్తానని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు.

**కడియం అసత్య ప్రచారం చేస్తున్నారు**
తన మంత్రి పదవి పోతుందంటూ కడియం శ్రీహరి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. తన ముందు కూర్చోవడానికి కడియం శ్రీహరి నామోషీగా ఫీలవుతున్నారని అన్నారు. మీడియాతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ పలు అంశాలపై స్పందించారు. కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. సీఎం ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్ద కడియం తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీలో నడిపించుకున్నట్లు ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నారని అన్నారు. కడియం కుమార్తెకు అదృష్టం ఉండి ఎంపీ అయ్యారని, తన కుమార్తెకు అదృష్టం లేక ఎమ్మెల్యే కాలేదని పేర్కొన్నారు. కడియం కుమార్తె ఎంపీ పదవి తీయాలని నేను అంటున్నానా? అని ప్రశ్నించారు.

# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

- తప్పు చేసిన వారికి ఖచ్చితంగా శిక్ష



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :**
ఎస్సీ ఎస్టీ ల పై అత్యాచారాలు, దౌర్జన్యాలు జరిగితే తప్పు చేసిన వారికి ఖచ్చితంగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మొదటి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పు చేసిన వారికి చట్టం ప్రకారం ఖచ్చితంగా శిక్ష పడాలని బాధితులకు న్యాయం జరగాలన్నారు. ఒకవేళ తప్పుడు కేసులు నమోదు చేస్తే విజిలెన్స్ కమిటీ సభ్యులు నచ్చచెప్పి కేసు ఉపసంహరించుకునే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. తప్పుడు కేసులు పెట్టడం, తప్పు చేసినప్పటికీ శిక్ష పడకుండానే బయట రాజీ పడిపోవడం వల్ల చట్టం నీరుగారిపోతుందని తెలియజేశారు. అదేవిధంగా ఎక్కడైతే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అవుతున్నాయో అది ఏ ప్రాంతంలో జరుగుచున్నాయి, ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి అనే విషయాలు నిశితంగా గమనించి నివేదిక రూపొందిస్తే అట్టి ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టీ సమస్యను పరిష్కరించవచ్చు అని పోలీస్ శాఖను ఆదేశించారు. డి.ఎస్.పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొదటి దశలో 48 మందికి చట్టం ప్రకారం నష్టపరిహారం రూ.27,2000 లు మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని, రెండవ దశలో 25 మందికి 40 లక్షల రూపాయలు పరిహారంగా ఇవ్వడం జరిగింది అన్నారు 21 మందికి మంజూరు కాలేదని నివేదిక సమర్పించారు. 59 కేసుల్లో చార్జి షీట్ ఫైల్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా 108 పి.టి కేసులు నమోదు అయ్యాయని వివరించారు. కమిటి సభ్యుడు ఎడవల్లి వీరప్ప మాట్లాడుతూ బుడగ జంగం వారి పై దాడులు జరుగుచున్నాయని, ముమ్మాలపల్లి, గోపాల్ పేట మండలం చాకల్ పల్లి లో బుడగ జంగం వారికి బెదిరించడం, రచ్చకట్ట పై కూర్చోకుండా చేయడం వాటి దౌర్జన్యాలు జరుగుచున్నాయన్నారు. స్పందించిన కలెక్టర్ బెదిరించే వారిపై కేసులు నమోదు చేసి తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా కమిటీ సభ్యులు వెళ్ళి బుడగ జంగాల ప్రజలకు ధైర్యం చెప్పాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, ఈ డి ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం పిడి డి ఆర్ డి ఓ ఉమాదేవి, కమిటీ సభ్యులు అగ్రికల్చర్ అధికారి గోవింద్ నాయక్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డి డబ్ల్యు ఓ సుధారాణి, సి. విశ్వం బాబు, నాగన్న, రామచందర్, వీరప్ప మాదారి భోజరాజు, స్వచ్ఛంద సంస్థల నుండి చిన్నమ్మ థామస్, ఏకే హమర్ రహమాన్,విజిలెన్స్ కమిటి సభ్యులు వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా పాత విజిలెన్స్ కమిటి సభ్యుడు కోల వెంకటేష్ ను కలెక్టర్ సన్మానం చేశారు.

# గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు

- సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**టీ మీడియా,జూన్ 20, పెద్దపల్లి బ్యూరో :**
పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని, బట్టుపల్లి గ్రామంలో నేడు జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు,ఆహార భద్రత కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,జన్ ధన్ బ్యాంక్ అకౌంట్,నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు బాంబు బెదిరింపు.. 6 డిటోనేటర్లు లభ్యం..




**టీ మీడియా ,జూన్20, వరంగల్ బ్యూరో :**
హనుమకొండ కోర్టుకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. బాంబు బెదిరింపుల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. కోర్టు ప్రాంగణంలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆరు డిటోనేటర్లు లభ్యమయ్యాయి. వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. న్యాయవాదులు, లాయర్లు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కోర్టులో బాంబు పెట్టినట్లు డయల్ 100కు గుర్తు తెలియని దుండగుడు ఫోన్ చేసి చెప్పాడు.

## అభివృద్ధి పథంలో రామగుండం

- ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్



**టీ మీడియా,జూన్ 20, గోదావరిఖని:**
అభివృద్ధి పథంలో రామగుండం ముందుకు దూసుకుపోతున్నదని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు.రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎన్ టి పి సి హెలీప్యాడ్ ట్యాంక్ నుండి నర్రశాల పల్లి ప్రభుత్వ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కోట్లాది రూపాయలతో రామగుండంలో అన్ని డివిజన్ లలో రోడ్లు, కాలువల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.రామగుండంలో మూత పడిన జెన్ కో పవర్ హౌస్ స్థానంలో 55 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టు సాధించామని రామగుండానికి పునర్ వైభవం తెచ్చే విధంగా నవ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ శివానంద్,ఇఇ.రామన్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి,కొలిపాక సుజాత పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మావోయిస్టు నేత గాజర్ల రవి అంతక్రియలు



**టీ మీడియా జూన్ 20, వరంగల్ బ్యూరో:**
ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ మరియు స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కీ,,శే,,గాజర్ల రవి అలియాస్ (గణేశ్, ఉదయ్) స్వగ్రామమైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో గాజర్ల రవి పార్థివ దేహానికి అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న అశేష ప్రజానీకం అభిమానుల నడుమ అసునయనాలతో అంత్యక్రియలు జరిగాయి.


## సిసి రోడ్ శంకుస్థాపన లో పాల్గొన్న ఎంపీ వంశీకృష్ణ




**టీ మీడియా,జూన్ 20,గోదావరిఖని :**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,శుక్రవారంరామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 5వ. డివిజన్,నర్రసలపల్లె గ్రామంలో ఎచ్ కె ఆర్ రోడ్ హెలిప్యాడ్ ఎస్ బి ఐ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు నిర్మించనున్న సీసీరోడ్‌కు రూ.200 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..అభివృద్ధి పనుల కోసం ఎల్లప్పుడూ ముందుంటా, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం నా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.రామగుండం ఎయిర్ పోర్ట్ కోసం నిరంతరంగా కృషి, సింగరేణి కార్మికుల పక్షాన పార్లమెంట్ లో గళం విప్పి సుమారు రూ.150 కోట్లు పెన్షన్ ఫండ్ కు కేటాయింపునకు కృషి, కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి మద్దతు,సింగరేణి కార్మికులకు స్వంత ఇంటి కల నెరవేర్చే దిశగా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మరింత బలమైన పోరాటం,సింగరేణి కార్మికుల కోసం నేను ఎప్పుడూ ఉంటాను. వారి సంక్షేమమే నా తొలి ప్రాధాన్యత.అభివృద్ధి కోసం నా గళం ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది అని ఎంపీ అన్నారు.

# విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం..

- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు!



**టి మీడియా, జూన్ 20, హైదరాబాద్ బ్యూరో:**
విదేశాలకు వెళ్లడం, అక్కడ ఉద్యోగాలు చేయడం చాలా మంది విద్యార్థుల కల. ఇలా విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుంటున్న కొంతమంది కేటుగాళ్లు నకిలీ ఉద్యోగ అవకాశాలు ఆశచూపి వాళ్లను నట్టేట ముంచేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఓ ముఠానే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నాచారంకి చెందిన నసీమా బాను అనే ఓ మహిళ, సయ్యద్ అదిల్ 23, ఫాతిమా, రేఖా అనే మరో ముగ్గురు కలిసి ముఠాలా ఏర్పడి తార్నాకలో వరల్డ్ వైడ్ ఓవర్సీస్ అనే కన్సల్టెంట్స్ ఏర్పాటు చేశారు. విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని సింగపూర్, ఆస్ట్రేలియా, రష్యా విదేశాల్లో ఉద్యగాలు, వీసాలు తక్కువ ఖర్చుతో ఇప్పిస్తామని సోషల్ మీడియా మాద్యామాల్లో ప్రచారం చేశారు. వాటిని చూసి వీరిని సంప్రదించిన కొంత మంది నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని సుమారు రూ.35 లక్షల వరకు వసూలు చేశారు. చెప్పిన మాట ప్రకారం తమ దగ్గరకు వచ్చిన వారికి విదేశాల్లో ఉద్యోగాలు వచ్చినట్టు నకిలీ ఆఫర్ లేటర్లు, ఫేక్ వీసాలు ఇచ్చారు. అయితే వీరు ఇచ్చిన ఆఫర్ లేటర్లు, వీసాలు నకిలీవని గుర్తించిన బాధితులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక తమ అసలు రూపం బయటపడంతో చేసేదేమి లేక డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పిన ముఠా ఇవాళ , రేపు అంటూ కాలం గడుపుతూ ఉన్నపలంగా అక్కడి నుంచి దుకాణం సర్దేశించింది. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు లాలాగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. విశ్వసనీయ సమాచారంతో సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, లలా గూడ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితులు నసీం బాను, అదిల్‌లను అరెస్ట్ చేసి వారి నుంచి 9 ఇండియన్ పాస్ పోర్టుల, 5 నకిలీ వీసా కాపీలు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని లలా గూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## విచారణ పేరుతో వేధించడంఖండిస్తున్నాం

- మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



**టీ మీడియా,జూన్ 20, పెద్దపల్లి బ్యూరో :**
కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని,తెలంగాణలో కాలేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కట్టి ప్రపంచ స్థాయిలో తెలంగాణ లో గుర్తింపు తెచ్చిన ప్రాజెక్టు అని, ఎలక్షన్లలో కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి కెసిఆర్ పేరు ప్రతిష్టలను దెబ్బతినే విధంగా చేశారని, ఇప్పుడు కమిషన్ వేసి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంథని, పెద్దపల్లి,రామగుండం నియోజకవర్గాల మండలాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ నాయకులపై కుట్ర, కుతంత్రాలతో కేసులు నమోదు చేస్తూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు నిదానందువురు దేవయ్య,జూలపల్లి మండల అధ్యక్షులు మల్లేశం,ఎలిగేడు మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, ఓదెల మండలాధ్యక్షులు వెంకట్ రెడ్డి,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు గణపతి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, సుల్తానాబాద్ మండల్ అధ్యక్షులు రాజ కొమురయ్య,మంథని మండల అధ్యక్షుడు వేగోళం శంకర్ గౌడ్,రామగిరి మండల అధ్యక్షులు శంకసి రవీందర్,కమాన్పూర్ మండల అధ్యక్షులు తాటికొండ శంకరయ్య, ముత్తారం మండల అధ్యక్షులు కిషన్ రెడ్డి, అంతర్గాం మండల అధ్యక్షులు కోల సంతోష్, పాలకుర్తి మండల అధ్యక్షులు ఇంజపురి నవీన్,రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్,ఐబీనగర్ పట్టణ అధ్యక్షుడు మేతుకు దేవరాజ్,ఫైవ్ ఇంక్లైన్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవి,గౌతమి నగర్ పట్టణ అధ్యక్షులు జక్కుల తిరుపతి,బిఆర్ఎస్ నాయకులు మోహన్ రావు, నారాయణదాసు మారుతి, ఇరుగురాళ్ల శ్రావణ్,సాయి, నరేష్,బుర్రి వెంకట్, రామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి



**టీ మీడియా,జూన్ 20, గోదావరిఖని :**
స్థానిక ప్రైవేట్ రేని హాస్పిటల్ యాజమాన్యం రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కు దరఖాస్తు చేసుకోగా,శుక్రవారం తనఖి నిర్వహించారు. ఈ తనఖీలలో ఆస్పత్రి నందు ఎక్స్ పైర్డ్ అయిన ఎమర్జెన్సీ మందులు,ఎక్స్ రే రూమ్ యందు ఎక్స్ పైర్డ్ అయిన ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ను గుర్తించడం జరిగినది అని అన్నారు. అందుకుగాను నోటీసులు జారీ చేస్తామని అన్నారు. ఎమర్జెన్సీ రూమ్ యందు అబ్జర్వేషన్ కోసం పేషంట్ కేస్ షీట్ లు మెయింటైన్ చేయడం లేదు అని అన్నారు. డాక్టర్ ల పేర్ల పట్టిక యందు వున్న డాక్టర్లు వారి కన్సల్టెంట్ సమయం లో ఆసుపత్రి యందు అందుబాటులో ఉండాలి అని,వీటిని సరిచేసుకోవాలని హెచ్చరించారు. అపుడే రెన్యువల్ దరఖాస్తు పరిశీలిస్తాం అని అన్నారు.

## జూరాల ప్రాజెక్టు భారీ వరద నీరు



**టీ మీడియా జూన్ 19 ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్ట్ కు భారీగా కొనసాగుతున్న వరద కొనసాగుతున్నది. జూరాల ప్రాజెక్టు పది గేట్లు ఎత్తివేసారు. 10 గేట్లు తెరిచిన వెంటనే కృష్ణానది నీరు శ్రీశైలం వైపు పరుగులు తీశాయి. జూరాల ప్రాజెక్టు పైనుండి ఇన్ ఫ్లో 84,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో : 75,735 క్యూసెక్కులుపూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 318.516 మీటర్లు,ప్రస్తుత నీటి సామర్థ్యం:317.500 మీటర్లు ఉన్నది. ఎగువ, జూరాల జల విద్యుత్ కేంద్రాలలో 5 యూనిట్లలో ఉత్పత్తి అవుతుంది, దిగువ జూరాల జల ఉత్పత్తి 6 జరుగుతున్నాయి.

## బిఆర్ఎస్ కార్యకర్తను కుటుంబాన్ని పరామర్శ



**టీమీడియా ,జూన్ 20, మెదక్ జిల్లా ప్రతినిధి :**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ నార్సింగ్ మండలం కేంద్రంలో అబ్దుల్ ఖయ్యూం అనారోగ్యంతో మరణించడం విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి,భరోసా ధైర్యం నమ్మకం ఏ కష్టం వచ్చినా మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నార్సింగి మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షులు కుమ్మరి బాబు, పెంటయ్య, ఎండి ఫరీద్, ఎండి జమీర్, అబ్దుల్ రహమాన్, తిప్పనబోయిన రాజు, జంగం రాజు,భూమయ్య, ఓం ప్రకాష్, భాషా నాయక్, పరశురామ్,దుబ్బ రాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**టీ మీడియా, జూన్ 20, రామకృష్ణాపూం**
బీక్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని ఆర్కే 4 గడ్డలో నివాసం ఉంటున్న గోగర్ల భీమయ్య అనే ఆటో డ్రైవర్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆటో యూనియన్ సభ్యులు అతని కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి, మనోధైర్యం చెప్పి ఆర్కెపి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలను అతని కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షులు ఎనగంటి సంపత్,పాక అంజయ్య, కమిటీ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగినది.

## పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**టీ మీడియా, జూన్ 19 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈరోజు జెడ్పి బిహెచ్ఎస్ , జాతర మైదానం హై స్కూల్ ను పర్యవేక్షించడం జరిగినది. విద్యార్థులతో ముచ్చటిస్తు పలు రకాల ప్రశ్నలు అడగడం విద్యార్థులు జవాబు చెప్పడంతో దానితో ఆయన సంతృప్తి చెందారు. ఈ ఇంగ్లీష్ ల్యాబ్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నావని అవి మీరు తెలుసుకుని నేర్చుకోవాలని, విద్యార్థులకు మంచిగా బోధించాలని ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చెప్పారు.




టీ-మీడియా

కంప చెట్లను కలుపు మొక్కలను తొలగించాలి

టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఇండ్ల మధ్యలో విపరీతంగా కంపతారు చెట్లు, కలుపు మొక్కలు పెరిగాయని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య అన్నారు. పీర్లగుట్ట పంచముఖి అంజనద్రి గుడి దగ్గర గల ట్రాన్స్ఫార్మర్ దగ్గర మొలిసిన కంప చెట్లను, కలుపు మొక్కలను అలాగే పోలీస్ క్వార్టర్స్ కి వెళ్లే దారిలో ఉన్న ట్రాన్స్ఫారం దగ్గర కంపచెట్లు విపరీతంగా పెరిగాయని వాటిని అధికారులు సంబంధిత సిబ్బందితో తొలగించాలని కోరారు. కంప చెట్లు దట్టంగా పెరగడంతో రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదం జరిగే పరిస్థితి ఉందన్నారు. అలాగే వర్షాకాలం ప్రారంభం అవుతుంది కాబట్టి ఇ మాలాగుట్ట ప్రాంతంలో ఇళ్ల మధ్యలో దట్టంగా మొలచిన కంపచెట్లలో వర్షపు నీరు చేరి నీటి కుంటలాగా తయారవుతుంది. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కంపతారు చెట్లను తొలగించి మురికి కాలువలు లేక మురికి నీరు ఇళ్ల మధ్యలోనే నిలిచి పోతున్నాయి కావున అధికారులు ఈ మురికి నీరు ముందుకు పారుతూ వెళ్లే విధంగా చేయాలని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య కోరారు.

Tmedia epaper Main jun-19-2025
https://epaper.tmedia.net.in/clip/36999

## విద్యుత్ ,మున్సిపల్ అధికారులకు ధన్యావాదాలు

**టీ మీడియా, జూన్ 20, వనపర్తి**
పట్టణం పీర్లగుట్ట ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ వెలసిన పిచ్చి కలుపు మొక్కలను తొలగించాలని ట్రాన్స్ఫార్మర్ల ను మంగళవారం సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య సందర్శించిన టీ మీడియాలో వచ్చిన వార్తకు విద్యుత్, మున్సిపల్ అధికారులు స్పందించి తొలగించినందున విద్యుత్, మున్సిపల్ అధికారులకు సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయన మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ మళ్ళీ పిచ్చి మొక్కలు పెరుగకుండా చూడాలన్నారు. నిత్యం ఈ ట్రాన్స్ఫార్మర్లు ఉండే రోడ్డు వెంబడి వాహనాదారులు, ప్రజలు, చిన్నపిల్లలు అతి ఎక్కువగా తిరుగుతూ ఉంటారు. ఈ ట్రాన్స్ఫార్మర్లు రోడ్డు అంచున ఉన్నందున ఎలాంటి ప్రమాదలు జరగకముందే విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి అని కోరారు.

# ఏపీ వల్లే బనకచర్ల వివాదం

- చంద్రబాబుతో చర్చలకు సిద్ధం
- రేవంత్ రెడ్డి చిట్ చాట్



**టీ మీడియా, జూన్ 20,ఢిల్లీ :**
గోదావరి – బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దిల్లీలో ఆయన చిట్ చాట్?లో మీడియాతో మాట్లాడారు. గోదావరి – బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో చర్చలకు సిద్ధమని వెల్లడించారు. ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దాం : కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని, పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేది కాదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోందని, బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైందని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దామని, ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దామని కోరారు. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని, న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దామని, వివాదాల పరిష్కారంలో తనకు ఎలాంటి బేషజాలు లేవని చెప్పారు. ఇద్దరు వ్యక్తులు కాదని, రాష్ట్రాల మధ్య వ్యవహారమని అన్నారు. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలని, విభజన చట్టం ప్రకారం గతంలో ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించామని అన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది : తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని, పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని అన్నారు. కింది రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్?కి హక్కులు ఉన్నాయంటున్నారని, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని తెలిపారు. జూన్ 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని, కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తామని తెలపారు. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తామని, ప్రధాని మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు నాయుడు సపోర్టు కావాలని అన్నారు. చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని, విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని, బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టని పేర్కొన్నారు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. 2016, 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2 జీవోలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని, గోదావరి–పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని, 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారని అన్నారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని, కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదని తెలిపారు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదమని, కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని సూచించారు. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని స్పష్టం చేశారు.